VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. 203

విశాలాంధ్ర

చందా వివరాలు — దిన పత్రిక 15 పైసలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	రు. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 23 సంచిక 175 | విజయవాడ 21-9-73 శుక్రవారం | 4 పేజీలు 15 పైసలు

704236

ఆగిపోయిన గుండెను ఆడించే కొత్త రకం యంత్రం

మాస్కో, సెప్టెంబరు 20

అకస్మాత్తుగా ఆగిపోయిన గుండెను తిరిగి స్పందించచేసే రకం యంత్రాన్ని అభివృద్ధి చేసినట్లు సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. 'మాస్కో న్యూస్' పై విషయం తెలిపింది. ఈ యంత్రాన్ని పని చేయించడానికి రెండు నిముషాలు చాలునని ఆ పత్రిక తెలిపింది.

టుమ్రీ

ఫక్రుద్దీన్ అహ్మద్ వ్యవసాయం
మిల్లర్ల లాభాలకే సాయం
బియ్యం వ్యాపారం జాతీయం
చెయ్యాలంటే మహాభయం

చైనా పర్యటనపై పాంపిడో సంతృప్తి

పారిస్, సెప్టెంబరు 20

చైనాలో పర్యటన సంతృప్తికర పరిణామాలను యిచ్చిందని ఫ్రాన్స్ అధ్యక్షులు జార్జి పాంపిడో నిన్న ఇక్కడ ప్రకటించారు.

కేరళ ప్రభుత్వ సంసిద్ధత

బియ్యం టోకు వ్యాపారం స్వాధీనానికి

తిరువనంతపురం సెప్టెంబరు 19

తమ రాష్ట్రానికి అవసరమైన మొత్తం ఆహార ధాన్యాల్లో కేంద్రం 50% కొనుగోలు సరఫరా చేసే పక్షంలో నెలరోజుల్లోనే తమ ప్రభుత్వం బియ్యం టోకువ్యాపారాన్ని స్వాధీనం చేసుకోడానికి సిద్ధంగా వున్నదని కేరళ ఆహారమంత్రి శ్రీ పాల్ ఏ మణి నేడిక్కడ విలేకరులతో అన్నారు

రాష్ట్రానికి అవసరమైన ఆహార ధాన్యాల్లో సగం మాత్రమే రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నాయని ఆయన తెలిపారు

కేరళకు ప్రత్యేక ఆహార కార్పొరేషన్ ఏర్పాటుచేసే సమస్యే లేదన్నారు

నూతన సూత్రాల ఆధారంగా అంతర్జాతీయ సంబంధాలు

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి బ్రెజ్నెవ్ ఉద్ఘాటన

సోఫియా, సెప్టెంబర్ 20

నూతన సూత్రాలు, అన్ని దేశాల చిత్తశుద్ధి దృక్పథంపై ఆధారపడి అంతర్జాతీయ సంబంధాలు వుండాలని, ప్రచ్ఛన్న యుద్ధసిద్ధాంతాలను పునరుద్ధరించరాదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్ అన్నారు.

బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు జివ్కోవ్ జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ అంతర్జాతీయ సంబంధాల నూతన వ్యవస్థ అవసరమని బ్రెజ్నెవ్ చెప్పారు. అయితే ఈ వ్యవస్థ నూతన సూత్రాలు, అన్ని దేశాల చిత్తశుద్ధి దృక్పథంపై ఆధారపడి వుండాలని అన్నారు.

"శాంతి, యూరప్ భద్రతలు రెండు కేవలం సోవియట్ యూనియన్‌కే సంబంధించినవే కావు. అన్ని దేశాలకు యిది కావాలి. అన్ని దేశాలు లాభపడాలి. ప్రస్తుతం వున్న అవకాశాలను కోల్పోవటం గొప్ప తప్పిదం కాగలదు."

జెనీవాలో యీ వారంలో ప్రారంభమయిన యూరప్ భద్రత మహాసభ సంప్రదింపుల దశను బ్రెజ్నెవ్ ప్రస్తావించారు.

ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణానికి తిరిగి వెళ్ళనే కొన్ని శక్తులున్నాయని ఆయన హెచ్చరించారు.

బల్గేరియా అధ్యక్షులు జివ్కోవ్ కూడా యీ సందర్భంగా బ్రెజ్నెవ్‌కు బల్గేరియా ప్రభుత్వపక్షాన ఆర్డర్ ఆఫ్ హీరో బహుమతి నియ్యాలని నిర్ణయించారు.

ఉద్రిక్తతసడలించువాతావరణాన్ని వెనక్కు నెట్టేందుకు అభివృద్ధినిరోధక శక్తులు ప్రయత్నిస్తున్నాయని రూనిరోవ్ అన్నారు. చైనా నాయకులను ప్రస్తావిస్తూ సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా "సెకండ్ ఫ్రంట్" ప్రారంభించింది వీరేనని విమర్శించారు.

రాధాకృష్ణన్‌కు ప్రధాని పరామర్శ

మద్రాసు, సెప్టెంబర్ 20

స్థానిక ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్‌ను ప్రధాని శ్రీమతి గాంధి నేడు పరామర్శించారు.

శ్రీమతి గాంధి చెంత రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. షా, కేంద్ర పారిశ్రామికాభివృద్ధిమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం వున్నారు.

శ్రీమతి గాంధి, డాక్టర్ రాధాకృష్ణన్‌తో 15 నిముషాలపాటు గడిపారు.

ఈనెల 10 వ తేదీ ఆస్పత్రిలో చేరిన శ్రీ రాధాకృష్ణన్ కోలుకుంటున్నారని ఆయనను పరీక్షిస్తున్న డాక్టర్లు చెప్పారు.

దొంగ వర్తకుల డిటెన్షన్‌కై ఉత్తర్వు

చిత్తూరు జిల్లా కలెక్టరుచే

తిరుపతి, సెప్టెంబరు 20

అత్యవసర వస్తువులను దొంగ రవాణా చేస్తున్నందుకు, బ్లాక్ మార్కెటు చేస్తున్నందుకు చిత్తూరు రొంపిచర్లలోని ఎస. మంగుగురు వ్యక్తులపై జిల్లా కలెక్టరు అంతరంగిక భద్రతా చట్టం క్రింద డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు

పై ఎనమంగురుగురిలో పి. శేషయ్యశెట్టి, పి. కృష్ణయ్య, పి. కె. సుబ్రహ్మణ్యాన్ని అరెస్టు చేశారు

వారిని నిర్బంధరూపాదు పై ఉత్తరు పంపారు ఎగిలిన ఐదుగుర్ని వెంటనే లొంగిపోవలసిందిగాను, లేకపోతే వారిఆస్తులను జప్తు చేయడం, ఒక్క సంవత్సరంపాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని కలెక్టరు హెచ్చరిక చేశారు చిత్తూరుజిల్లాలో యీ విధంగా బ్లాక్‌మార్కెటీర్లను అరెస్టు చెయ్యడం యిదే ప్రథమం (ఏ ఏ)

మరో నాలుగు టెలీకమ్యూనికేషన్ శిక్షణా కేంద్రాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ఇటీవల మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్, అహమ్మదాబాద్ పట్టణాలలో టెలీ కమ్యూనికేషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశారు

ఈ శిక్షణా కేంద్రాలలో ఇంజనీరింగ్‌సూపర్వైజర్లకు శిక్షణ ఇస్తారు వీటితో కేరళలోని టెలికమ్యూనికేషన్ శిక్షణా కేంద్రాల సంఖ్య 3 కి చేరుతుంది

త్రివేంద్రం, తంజావూరు, బరంపూర్, తిరువనంతపురంలలో యింతకు మునుపే శిక్షణా కేంద్రాలు ఏర్పాటుచేశారు

వచ్చే కొద్ది వారాల్లోనే ఢిల్లీ మీరట్, బికనీర్ నాసిక్‌లలో కూడా ఇదేరకం కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు

సమీప భవిష్యత్తులో టెలి కమ్యూనికేషన్ కార్యక్రమాలను విస్తరించవలసిన దృష్ట్యా సాంకేతిక సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి తంతి తపాలాశాఖ వారు చురుగ్గా తమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు

ఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం

ఆటోరిక్షా డ్రైవర్లపై

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

హింసాయుత చర్యలకు దిగాలన్న ఆరోపణపై దక్షిణ ఢిల్లీలో నేడు ఆటోరిక్షాడ్రైవర్లపై పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు

ఆటో రిక్షా డ్రైవర్లు తమపై లాఠీ విచారణ ప్రారంభించడంతో బాష్పవాయువును ప్రయోగించినట్లు పోలీసులు చెప్పారు.

నిన్న ఒక ఆటోరిక్షా డ్రైవర్‌పై ట్రాఫిక్ కానిస్టేబుల్ చేయి చేసుకున్నందుకు నిరసన తెలియచేస్తూ 500 మంది ఆటోరిక్షాడ్రైవర్లు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగజేయడంతో ఇబ్బంది ప్రారంభమైంది

P C S No 365

You are instructed to issue the following grains as levies to F.P.S. 365/A
Rice 5 Qtls
Wheat 6 Qtls
Sugar 3 Qtls

F.P. Shop. No 365/A

You would have to supply 5 Quintals may be substituted with 10 Cwt. of Gold Wheat & Sugar in 15 F.P.S No 365.

7/9/73

ఫార్సుగా తయారైన చౌకడిపోల తనిఖీ

రాష్ట్రపతికి హైదరాబాద్ నగర కమ్యూనిస్టు సమితి మెమొరాండం

హైదరాబాద్, సెప్టెంబర్ 20

ఇటీవల జంట నగరాలలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కొన్ని చౌకడిపోలను తనిఖీ చేసిన సందర్భంగా పౌర సరఫరాల శాఖ అధికారులు అవలంబించిన పద్ధతులను అయన దృష్టికి తెస్తూ నగర కమ్యూనిస్టు సమితి నేడు రాష్ట్రపతికి ఒక మెమొరాండాన్ని సమర్పించింది.

అధికారులు అవలంబించిన క్షుణ్ణతతో పద్ధతులవల్ల తనిఖీ కార్యక్రమం ఒక పార్సుగా తయారైందని రాష్ట్రపతిని కలుసుకున్న ప్రతినిధివర్గ సభ్యులు శ్రీయుతులు అమ్‌రోక్‌రావు (సమితి కార్యదర్శి) బి. రాములు ఏ నాగేశ్వరరావులు అయనకు వివరించారు

మెమొరాండం పూర్తి పాఠం యిలా వుంది

అవసరమైన రాజకీయ నిర్ణయము, తర్కము లేకుండా అత్యున్నతాధికారంలో వున్న వ్యక్తులు చౌకడిపోలను హఠాత్తుగా తనిఖీ చేయటంవల్ల కలిగే ప్రయోజనాలపై విభిన్న అభిప్రాయాలు వుండవచ్చు ఇటీవల మీ తనిఖీ కార్యక్రమానికి సంబంధించిన అధికారులు అవలంబించిన పద్ధతుల విషయంలో కొత్త అంశాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని మేము మీ దృష్టికి తీసుకువస్తున్నాం

మీరు ఈనెల 2 వ తేదీన హుమాయున్ నగర్‌లోని ఒక చౌకడిపోను (యస్ పి యస్ నం 381 ఎ) సందర్శించి అందులో సక్రమంగా నిల్వలు కర్రీలు లేకుండా వుండటాన్ని కనుగొనటాన్ని మీరు గుర్తు తెచ్చుకొనండి చౌకడిపోలోని నిల్వలు కర్రీలు లేకపోవటంవల్ల మీరు సంతృప్తిని ప్రకటించారు

(మిగతా 3 వ పేజీలో)

పత్రికా యాజమాన్య వికేంద్రీకరణ

ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని గుజ్రాల్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 20

పారిశ్రామిక సంస్థల పట్టునుంచి పత్రికా యాజమాన్యాన్ని తొలగించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని రేడియో సమాచార మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ నేడిక్కడ పునరుద్ఘాటించారు

నేటి ఉదయం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటైన కాని ప్రభుత్వం జోక్యంకాని వుండబోదని మంత్రి హామీ యివ్వాలని కోరుతూ

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు శ్రీ వి జి వాలాక్షి సమావేశానికి అధ్యక్షత వహించారు ఆయన యూనియన్ తరపున కేంద్ర మంత్రికి మెమొరాండం అందజేశారు

పత్రికా యాజమాన్య వికేంద్రీకరణ విషయమై సంస్థలు వదే వదే ప్రకటనలు చేస్తున్నారు తప్ప యిప్పటికి ప్రభుత్వం ఎలాంటి తర్కాలు తీసుకోలేదని తెలుపుతూ ప్రభుత్వ ప్రతిపాదనలకు బదా వ్యాపారులు తూట్లు పొడిచారన్న ఆందోళన తమకున్నదని మెమొరాండంలో పేర్కొన్నారు

పత్రికా స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని ఈ విషయమై గుత్తపెట్టుబడిదార్ల జోక్యం కాని ప్రభుత్వం జోక్యంకాని వుండబోదని మంత్రి హామీ యివ్వాలని కోరుతూ

కేంద్రమంత్రి శ్రీ గుజ్రాల్ మెమొరాండానికి సమాధానమిస్తూ, పారిశ్రామిక సంస్థల పట్టునుంచి పత్రికా యాజమాన్యాన్ని తొలగించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని తెలిపారు.

పత్రికా స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని, పత్రికా స్వాతంత్ర్యం అంటే యజమానుల స్వాతంత్ర్యం కాదని సంపాదకులకు, వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే స్వాతంత్ర్యం వుండాలని శ్రీ గుజ్రాల్ అన్నారు

యజమానులు పత్రికా స్వాతంత్ర్యాన్ని

[మిగతా 2 వ పేజీలో]

మెడికల్ ఎంట్రన్స్ పరీక్షకు
శిక్షణ క్రొత్తబ్యాచ్‌లో అడ్మిషన్లు 24-9-73, క్లాసులు 29-9-73 నుండి. (వస్తు బ్యాచ్‌లో సీట్లు లేవు)
బి ఎస్‌సి డెంటల్ ఎంట్రన్స్‌కుగూడా శిక్షణ గలదు.
ఇతరులు రిజర్వేషన్ తరగతి మరొక బ్యాచ్ వుంటుంది.
బాల బాలికలకు వేర్వేరు హాస్టల్సు గలవు కాని సీట్లు రిజర్వు చేసుకోవాలి.
షెడ్యూల్డు కులాలకు, తెగలకు ఫీజు తగ్గించబడును.
శాంతాకాలేజి
ఫోన్ 21522
బ్రాడీపేట
గుంటూరు-2
ప్రాస్పెక్టస్ ఉచితం
పి శ్రీమన్నారాయణ ప్రిన్సిపాల్
వీరాల శాంతా కాన్వెంటులో నర్సరీమండి ఇంగ్లీషుమీడియంలో శిక్షణ హాస్టలుగలదు

ఆరెండు లక్షలూ
నీ దృష్టిలో ఒక
కాగితాల కట్ట!
ఆ డబ్బును
చెమట బిందువులుగా
నెత్తురు చుక్కలుగా
మార్చి చూడటం
నీ చేతకాదు!

3 వరు

అయిల్ మిరుసన్న
అవమానిస్తున్నారు!
నన్నేకాదు! ఈ తరం
కుర్రవాళ్ళనే
అవమానిస్తున్నారు!
మేమూ
సంపాదించగలం!
మీకన్న ఎక్కువే
సంపాదించగలం!
ఛాలెంజ్!!

శ్రీసారథి ఎ.టి.బి.అండ్.కంబైన్స్
మైనరుబాబు
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: తాతినేని ప్రకాశరావు
మాటలు: ఆచార్య ఆత్రేయ భమిడిపాటి
సంగీతం: టి. చలపతిరావు



నవయుగ

సర్వాధికారములు గల్గిన శ్రీవిజయలక్ష్మీ కంబైన్స్, కాకినాడ; రాయలసీమకు: విజయలక్ష్మీ కంబైన్స్, మద్రాసు; తూర్పుగోదావరి జిల్లాకు పంపిణీదారు: శ్రీవిజయలక్ష్మీ ఫిల్మ్స్, కాకినాడ

విశాలాంధ్ర

1973 సెప్టెంబరు 21 శుక్రవారం

ఐరాసలో జర్మనీలు

ఐక్యరాజ్య సమితిలో ఉభయ జర్మనీలకు సభ్యత్వం లభించడం మాగుతోన్న ప్రపంచ పరిస్థితులకు, అంతర్జాతీయం గానూ ప్రత్యేకించి యూరోపులో ప్రారంభమైన సామరస్య సాధనాక్రమానికి సంకేతం. ఇంతవరకు అనేక కారణాలవల్ల వివిధ దేశాలకు ప్రాతినిధ్యం లేనందువల్ల ఐరాసస్వరూప,స్వభావాలలో కొట్టాచ్చినట్లు కనబడే లెలితి కొంతకాలం క్రితం ప్రజా చైనా రిపబ్లిక్, యిప్పుడు జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్, పశ్చిమ జర్మనీలు చేరడంతో ఆ సంస్థకు గల ప్రాతినిధ్య ప్రతిపత్తి, అధికారంలో గణనీయమైన మార్పు కలిగిన మాటవాస్తవం. కాగా యింకా ఉద్రిక్తతలకు రంగాలుగా వుంటోన్న వియత్నాం, కొరియాలకు కూడా అక్కడి వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రాతినిధ్యం కలిగించినప్పుడు కాని ఈ లెలితి పూర్తిగా తొలగిపోదు

నాజీ హిట్లర్, అతని మిత్రులు ముసోలినీ, టోజోలు ప్రారంభించిన ద్వితీయ ప్రపంచ సంగ్రామ భీభత్స వాతావరణంలో ఏర్పడ్డ ఫాసిస్టు వ్యతిరేక సంఘటన కొనసాగింపుగానే ఐరాస ఉద్భవించింది మానవాళిని మరో ప్రపంచ యుద్ధ ప్రమాదం బారినుండి రక్షించడమే ప్రధానాశయంగా ఐరాస ప్రణాళిక ఉట్టంకిస్తున్నది సార్వభౌమాధికారం, సమానత్వం, ప్రాతిపదికలపై విభిన్న సామాజిక వ్యవస్థలుగల దేశాలమధ్య శాంతి, సామరస్య సాధనకై జరుగుతోన్న కృషిలో ఉభయ జర్మనీల ప్రవేశంతో ఐరాస మరింత క్రియాశీలమైన పాత్ర వహించేందుకు అవకాశం కలుగుతుందనడం నిర్వివాదాంశం.

సార్వభౌమాధికారంగల స్వతంత్ర దేశాలుగా ఉభయ జర్మనీలు ఏర్పడేమనుతోన్న వాస్తవం గుర్తించి వ్యవహరించడం ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం అలముకొన్న పరిస్థితిలో సాధ్యం కాలేదు 'జర్మన్ సమస్య' అంటూ పశ్చిమ దేశాలు పశ్చిమ జర్మని పేర్కొంటున్న దానికి పరిష్కారం పై వాస్తవాల ప్రాతిపదికపై మినహా జరగడం అసంభవము సోవియట్ యూనియన్, జి డి ఆర్ లు స్పష్టం చేశాయి ఆ వాస్తవాలను అలక్ష్యం గానైనా పశ్చిమ రాజ్యాలు గుర్తించి నందుననే బెర్లిన్‌పై నాల్గురాజ్యాల ఒప్పందం, సోవియట్ యూనియన్, పోలెండ్‌లతో పశ్చిమ జర్మనీ ఒడంబడికలు, ఉభయ జర్మనీలమధ్య సాధారణ సంబంధాల ఒప్పందం సాధ్యమైనవి దీనితోపాటు సోవియట్ యూనియన్ చొరవతో యూరోపులో శాంతి, భద్రత, సహకారాలకై జరుగుతున్న కృషిలో కూడా గణనీయమైన పురోగతి కన్పిస్తోంది ఈ పూర్వ రంగంలో ఐరాసలో ఉభయ జర్మనీల ప్రవేశం ప్రపంచశాంతికీ, సామరస్యానికీ తోడ్పడే అంశం అనడం నిస్సందేహం వాటి ప్రవేశానికి లభించిన ఏకగ్రీవామోదం అందుకు నిదర్శనం

రాష్ట్ర నాయకులతో శ్రీ దీక్షిత్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ముల్కీ సమస్యపై ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన వివిధ వర్గాల నాయకులతో కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ వేరు వేరుగా సుదీర్ఘంగా చర్చలు జరిపారు

రాష్ట్ర సమైక్యత పరిరక్షణ ఉద్యమ ప్రాంతాల ప్రజలకు న్యాయం చేకూరే విధంగా కేంద్రం రూపొందించిన సవరణలను వెల్వడించనున్న పరిణామం వల్ల ఉభయ ప్రాంతాల చేర్పులువాదులు సమాన అసంతృప్తి వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది. అయితే ప్రత్యేక తెలంగాణా నాయకులు డాక్టర్ చెన్నారెడ్డి మాత్రం విభజన ఒకటే సమస్యకు పరిష్కారమన్న తన వైఖరిని పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రాంతం చేర్పులువాదుల తరఫున డి.పి. నుర్నూరెడ్డి, పి. అనిరెడ్డి, కృష్ణ మూర్తి నాయుడు మూర్తిరాజు తదితరులు 90 నిముషాలపాటు ఒంటరిగా చర్చలు జరిపారు

ఆంధ్ర ప్రాంతాలకు చెందిన పార్లమెంటు సభ్యులు రేపు హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి. సి. శుక్లాను కలుసుకుంటారు. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి శ్రీ వి. కృష్ణమాచారి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

తెలంగాణా ప్రాంతం చేర్పులువాద నాయకులు గ్రూపులుగా శ్రీ దీక్షితును కలుసుకున్నారు. శ్రీ చెన్నారెడ్డి హోంమంత్రితో 12 మంది శ్రీ దీక్షితును కలుసుకొని తెలంగాణ సమస్యపై తమ అభిప్రాయాలు తెలియచేశారు

పి.ఎల్. 480 నిధులపై భారత్ సూచనకు అమెరికా ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబరు 20

పి. యల్. 480 నిధుల సమస్యను పరిష్కరించేందుకు భారతదేశం చేసిన ప్రతిపాదనను అమెరికా స్థూలంగా ఆమోదించినట్లు తెలుస్తున్నది.

పి.యల్. 480 నిధులు రు. 2350 కోట్ల మేరకు వున్నాయి. భారత్ సూచిన ప్రకారం రు. 870 కోట్లను భారతదేశంలో అమెరికా కార్యక్రమాలకు ఉపయోగిస్తారు. మరో రు. 1000 కోట్లను వ్యవసాయ అభివృద్ధి, గ్రామీణ విద్యుదీకరణ, గృహనిర్మాణం యితర యితర ప్రాజెక్టులకు వెచ్చిస్తారు. రు 73 కోట్లను నగదు రూపంలో అమెరికా రాయబార కార్యాలయం తీసుకుంటుంది.

భారత సూచనలపై అమెరికా రాయబారి డేనియల్ మోయినిహాన్, విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్‌తో చర్చించేందుకు యిక్కడ తన పర్యటన.

రు. 75 కోట్ల నగదు మినహా మిగతా మొత్తం భారతదేశం తూర్పుయూరోప్ దేశాలలోనే వెచ్చిస్తుంది. అనగా పి. యల్. 480 నిధులను భారతదేశం ఊహించినట్లే వెచ్చించనున్నది.

పౌర పరఫరా శాఖలో అవినీతి

రాష్ట్రపతి విమర్శ

హైదరాబాదు, సెప్టెంబరు 11

దేశమంతటా పౌరసరఫరాల యంత్రాంగంలో అవినీతి చేరిపోయిందని రాష్ట్రపతి శ్రీ గిరి నేరుగ్గా అన్నారు.

నగర పౌరసరఫరాలకు చెందిన 10 మంది వికింగ్ ఇన్ స్పెక్టర్లు, నిర్వాహక సమస్థకుంటి రాష్ట్రపతి నిలయంలో అయన ప్రసంగించారు.

ఈ శాఖ సమస్యలు విస్తృతంగా పనిచేస్తే అవినీతి తావుండకూడదని చెప్పారు. సరుకు వ్యతిరేక కార్యకలాపాలు సాగించే శక్తులను పట్టుకోవడంలో ఇన్ స్పెక్టర్లకు పాయింటేం యిస్తే ప్రతి కార్యాలయంలోనూ "మంచి పాయింటు" కమిటీలు ఏర్పరచాలని సూచించారు.

సరుకు గడువుకు సంబంధించి శ్రీ వి. వి. రావు, శ్రీయుతులు రామి రెడ్డి, రాజారావు, గోవిందరాజులు, శివర అవినాష్టు మొదలైన పోలీసయ్యారు.

రు.12 వేల వాగ్దానం

బూరాడ కుటుంబ సహాయ నిధికి

విజయవాడ, సెప్టెంబరు 19

శ్రీ బూరాడ శేషాచారయ్య జ్ఞాపకార్థం గా సహాయ నిధికి విజయ బ్యాంకు నిధి సంబంధ సభలో పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు నిధికి రు. 11,312.00 లు వాగ్దానం చేశారు.

నిధి సమాజానికి ఒక కమిటీ ఏర్పడింది.

విజయవాడ మున్సిపల్ వర్కర్స్ ఒక రోజు వేతనాన్ని యివ్వగలరని, బుధవారాపు రు. 5 వేలు వుండగలదని యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పోతరాజు ప్రకటించారు.

గుంటూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రు. 1000, అనంతపురం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రు.100, విజయవాడ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ యూనియన్ రు. 1000, విజయవాడ ఆటోమొబైల్ వర్కర్సు యూనియన్ రు. 116, విజయవాడ స్కూటర్ లేబర్ యూనియన్ రు. 116, సైకిళ్ల వర్కర్స్ యూనియన్ రు. 558, విజయవాడ పాత బస్సుల కార్మికుల ఆటోనియన్ రు. 1116, మోలాల్ పార్టు సెకండ్ హాండ్ బస్సాం పేట వర్తకులు రు. 558, ముత్యాల కార్మిక సంఘం రు. 1116, లారీ ముత్యాల కార్మిక సంఘం రు. 1116 యివ్వగలరని ఆయా కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు

శ్రీ రాలి వెంకటరెడ్డి రు 116 విరాళం ప్రకటించారు

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి నిధి సమాజం చేయగలదని సమితి కార్యదర్శి శ్రీ మందపాటి నాగిరెడ్డి విశాలాంధ్ర పరిస్థితిలో ఉద్యోగులు నిధి యివ్వగలరని విజ్ఞప్తి సమితి అనకాపల్లి సెక్రటరీ శ్రీ టి వెంకటేశ్వరరావు ప్రకటించారు

పంతాప సభ

విజయవాడ సెప్టెంబరు 19

కార్మిక, కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకై జీవితాంతంవరకు పోరాడిన శ్రీ బూరాడ శేషాచారయ్య ఆశయసాధనకై కృషి చేయాలని బూరాడ శేషాచారయ్య సంతాప సభలో ప్రసంగించిన వక్తలు పిలుపు యిచ్చారు

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు అధ్యక్షత సంతాపసభ జరిగింది

శ్రీ శేషాచారయ్య జీవితాంతం వరకు కార్మిక అనుశ్రేయస్సు కోసమే పోరాడారని ఏనాడూ తన యింటి పరిస్థితి గురించి అలోచించలేదని, ఎంతో నిరాడంబరంగా తమ జీవితాన్ని గడిపారని వక్తలు చెప్పారు

రాష్ట్ర కార్మిక ఉద్యమం కృష్ణాజిల్లా కమ్యూనిస్టు ఉద్యమం యిటీవల అగ్రనాయకులను కోల్పోయిందని యీ పోటును భర్తీ చేయటానికి కార్యకర్తలు యువకులు అనుంతర పిక్కలో కృషి చేయాలని వక్తలు ప్రకటించారు కమ్యూనిస్టు, కార్మిక నాయకులు కోరారు

శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ శ్రీ బూరాడ కుటుంబం నిరాడంబరంగా వున్నదని అన్నంలో కూడిన ఒక చిన్న యిల్లు మినహా పరేమీ లేదని తెలుపుతూ అయన కుటుంబానికి సహాయంగా నిధి అందజేయవలసిందిగా పార్టీ సభ్యులకు సానుభూతి పరులకు, శ్రీ బూరాడ మిత్రులకు విజ్ఞప్తి చేశారు

అంత్య క్రియలలో పాల్గొనడానికి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున కార్యవర్గ సభ్యులు శ్రీ యల్లమందారెడ్డి ప్రసంగిస్తూ కృష్ణాజిల్లా 6 గురు అగ్ర నాయకులను యిటీవల కోల్పోయినదని ధృఢ దీక్షతో బాధ్యతతో కృషిచేసి ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళాలని కార్యకర్తలను కోరారు

ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు శ్రీ కోళ్ళపల్లి సత్యనారాయణ ప్రసంగిస్తూ శ్రీ బూరాడ కుటుంబ సహాయానికి ట్రేడ్ యూనియన్ యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తానని అన్నారు

ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు శ్రీ కనకశక్తి నాగయ్య విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ పెద్దింటి సుబ్బారావు,కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మార్కండేయులు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ జె. ఎన్.ఆర్. ఆంజనేయులు, విజయవాడ సి.ఐ.టి.యు. కార్యదర్శి శ్రీ దివాకర్, పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పోతరాజు, పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అత్తలూరి నర్సింహారావు, గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మందపాటి నాగిరెడ్డి, రాష్ట్ర శాంతి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పొన్నం వీరభద్రయ్య, న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ పూర్ణ తంగిరాలు, పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కర్నాటి రాజు మోహనరావు, ఆంధ్ర విద్యార్థి సమితి జనరల్ సెక్రటరీ శ్రీ టి. వెంకటేశ్వరరావు, తూర్పు గోదావరి జిల్లా కార్మిక నాయకులు శ్రీ రాజన, పై న్యా కార్మిక నాయకులు శ్రీ శివరామకృష్ణ, రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ కోటేశ్వరరావు, శ్రీ విని కొండలరావు, క్షవర వృత్తిదార్ల సంఘ నాయకులు శ్రీ బాల్లు, పట్టణ కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ ఉప్పుల పాటి రామకుటుంబరావులు ప్రసంగించారు. శ్రీ బూరాడ శేషాచారయ్య కుటుంబానికి తమ సానుభూతిని తెలియచేశారు.

పిడుగుపడి 8 మంది మృతి

ఫుట్‌బాల్ మ్యాచ్‌లో

మచిలీపట్నం, సెప్టెంబరు 19

ఒక ఫుట్‌బాల్ మ్యాచ్‌ను జనంపై పిడుగు పడడంతో 8 మంది మరణించారు 29 మంది గాయపడ్డారు వారిలో పెద్దమంది ఎడ్లాపల్లి ఈ సంఘటన నిన్న జరిగింది గాయపడ్డవారిలో ఒకరి పరిస్థితి ప్రమాదంగా ఉంది

యస్. జి. ఓలధర్నా

విజయవాడ తాలూకా కార్యాలయం ముందు

విజయవాడ, సెప్టెంబరు 20

రాష్ట్ర యస్. జి. ఓ. అసోసియేషన్ పిలుపుపై విజయవాడ తాలూకా కార్యాలయం ముందు నేడు ధర్నా జరిగింది.

2½ మాసాల నాడన అధ్యాపక రిజర్వేషన్ ఆయుధాలతోకల తాలూకా చేయాలని అని సహచరులకు తెలియజేశారు.

శోట శ్రీరామమూర్తి

శ్రీ యూ టి యు సి నాయకులు శ్రీ బూరాడ మృతి పట్ల మంగళగిరి కార్మికుల తరపున, గుంటూరుజిల్లా యువ కార్మిక సమాజ్య తరపున శ్రీ కోట శ్రీరామమూర్తి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

భీమవరం మున్సిపల్ కార్మికుల సంతాపం

భీమవరం ప్రెస్ యూనియన్ నాయకులు శ్రీ బూరాడ శేషాచారయ్య మృతిపట్ల భీమవరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అత్యవసర సమావేశం ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది.

శ్రీ బూరాడ కుటుంబానికి సమావేశం సానుభూతిని తెలిపింది.

టి.ఎం.ఎస్. సంతాపం

శ్రీ బూరాడ శేషాచారయ్య మృతికి తమ కోసం పోరాడి కృతకృత్యుడగా పాయకుండిన కార్మికులకోసం కోల్పోయిందని మాజీ శాసన సభ్యుడు శ్రీ టి. ఎం. ఎస్. భగవతిరావు సేవాక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషిచేసిన మున్సిపల్ కార్మికులకు బాగా తెలుసన్నారు

శ్రీ భగవతిరావు నేడు బూరాడ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు

బూరాడ శేషాచారయ్య మృతికి పట్టణ సెంట్రల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు కంపనీ వర్కర్స్ సంతాపం ప్రకటించారు.

విన్న శ్రీ బూరాడ అంతిమయాత్ర సందర్భంగా అరవయేళ్ల కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం తర్క యస్ జి ఓ నాయకులు శ్రీ కాసా కృష్ణ దారినాయకులు పుష్పగుచ్ఛాలు వుంచారు

ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా జిల్లా కార్యవర్గం బూరాడ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించింది

చివరిక్షణం వరకు....

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 19

నిన్న మృతి చెందిన కార్మిక నాయకులు శ్రీ బూరాడ శేషాచారయ్య చివరి క్షణంవరకు కుటుంబ విషయాలకంటే కార్మికుల క్షేమంగురించే అర్థతతో ప్రశ్నించారు

శ్రీ బూరాడ శోకిస్తూ శ్రీ ఉప్పుల సాంబ రామకుంద్రరాజా ప్రభృతులు నిన్న విశాలవక్షం వెళ్ళారు విజయవాడ కార్మిక సంఘాల సమితిలు గూర్చి కామ్రేడ్స్ ఆరోగ్యంగూర్చి చివరి క్షణం వరకు ప్రశ్నించారు తన కుటుంబం అర్థిక పరిస్థితిగూర్చి ఒక్కసారైనా అడగలేదు తన ఆరోగ్యం బాగుపడగలదని పక్కా కార్మికులకై కృషి చేయాలనని ఉత్సాహంతో నిష్క్రమించారు

చేటి సంతాపసభలో శ్రీ రామకుంద్రరాజా యీ విషయాన్ని తెలియజేశారు

తెలుగుదేశం క్రిశం శ్రీ వెల్లంకి సుబ్బారావు వెళ్ళగా దమపుర్రోపటానికి మార్క్సిస్టు సాహిత్యాన్ని పంపాలని కోరారు

విజయవాడ ఆకాశవాణి ప్రసార శక్తి పెంచాలి

శ్రీనివాసరావు విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 19

విజయవాడ ఆకాశవాణి ప్రసార శక్తిని పెంచాలని కేంద్ర సమాచార ప్రసార మంత్రి శ్రీ గుజ్రాల్‌కు రాష్ట్రపతి సభ్యులు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తెలియజెప్పేందుకు టెలివిజన్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన ఒక మెమొరాండంలో కోరారు. శ్రీ శ్రీనివాసరావు ఆకాశవాణి సంప్రదింపుల సంఘ సభ్యులు కూడా.

పత్రికలకూ, తరంగచిత్ర పరిశ్రమకూ కేంద్రమైన విజయవాడలో ఆకాశవాణి వివిధ భారతి ప్రసారాల్లో అతి తక్కువ తెలుగు పాటలు వినిపించడంవల్ల ఆయన ఆశ్చర్యం ప్రకటించారు.

తమిళనాడులో తమిళ కార్యక్రమాలతో పోల్చితే ఆంధ్ర,కర్నాటక వివిధ భారతిలో తెలుగు కార్యక్రమాలవల్ల సరకు తక్కువేనని ప్రసారకులకు తోచనన్నారు.

ఈ విషయమై తరంగ చిత్ర వాణిజ్య మండలి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పరిణామం శూన్యం అయింది

అన్నివిధాలనూ విద్యుదీకరణమైన దేవుంపే, విశుద్ధమయిన ఆదునికలరకరా దలనచిత్రాల సౌండ్‌ట్రాక్ ప్రసారం చేయ రాదని ఆకాశవాణి కేంద్రాలకు ఉత్తరు విచ్చారు ఇలాగయితే చిత్రం విడుదల తయారు ఏడాదికైనా ఆకాశవాణిలో ప్రసారం కాగలదా? మార్కెట్‌లో అనేక కాలా చిత్రాలున్నవుకు పాడబడిపోయిన కన్న చిత్రం వినడంలో విజ్ఞప్తులు ఆసక్తి ఆనందం మిగుంబుంది? తెలుగులో ఇంకా ప్రజాదరణ ఉన్న కార్యక్రమాలవల్ల ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారన్నది ప్రశ్నార్థకమే?

గ్రామఫోన్ రికార్డులపై, రికార్డ్ కంపెనీల గుత్తాధిపత్యంపట్లకూ సమస్య, పడివేసే విజ్ఞప్తులు చేసుకున్నప్పటికీ చిత్రం విడుదలయినే అవు తెలుగు కూడా తెలుగు రికార్డులు రావడంలేదు కనుక పరిశ్రమ ప్రార్థుల్లతో ఆకాశవాణి కాంట్రాక్టులు చేసుకుని తగిన చెల్లింపు యిచ్చి పాటల పేపర్లు పొందాలని అని తెలిపారు

ఫిల్మ్ ఛాంబర్ సూచన

విజయవాడ ఆకాశవాణి కేంద్రంలోవున్న 30 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌స్థానే 100 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ ఏర్పాటు చేయాలని ఆంధ్ర ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు శ్రీ గుజ్రాల్‌ను కోరింది

ఛాంబర్ అధ్యక్షుడు శ్రీ పి. శుభ్రదేవరరావు నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం మంత్రిని కలుసుకుని మెమొరాండం సమర్పించింది

మిగిలిన భారతి ప్రసారాలు కనీసం కిలోమీటర్ల పరిధిలో ప్రాంతాలకు కూడా వినిపించటం లేదని తెలిపి ఆ మెమొరాండంలో పేర్కొన్నారు

వ్యాపారప్రకటనలు చూసేందుకై విజయవాడ ఆకాశవాణిలో ప్రత్యేక విభాగం తెరవాలనిచారన్నారు మిగిలినవారితో తెలుగు పాటలు ఎక్కువ సమయం కేటాయించాలని తెలుగు రికార్డులు ఇవ్వడం ఆకాశవాణి కొనాలని తెలిపారు

శ్రీ మాలెంపాటి హత్య కేసులో ముగ్గురి అరెస్టు

మచిలీపట్నం, సెప్టెంబరు 19

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి పాల కాశ్యపులావు హత్య సంబంధంగా గత రాత్రి తుం శ్రీనివాసరావు యం రామయ్య డి రామకృష్ణ ప్రకాశ్ అనే వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు

లంబాడ్ కొరకు పోలీసు అధికారుల సహకారం కోరుతూ తగిన ఉద్యోగులతో చేయగలరని కోరుతూ కలెక్టర్ కు విజ్ఞప్తి పంపారు



ఢిల్లీ - బొంబాయిలలో కేంద్రోద్యోగులప్రదర్శనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

కేంద్ర సచివాలయ ఉద్యోగులు, సచివాలయానికి అనుబంధించిన వివిధ ఆఫీసుల ఉద్యోగులు నేడిక్కడి ప్రదర్శన జరిపారు

1968 సెప్టెంబరులో కేంద్ర ఉద్యోగుల సమ్మె సందర్భంగా మరణించిన ఉద్యోగులకు శ్రద్ధాంజలి ఘటించడానికి యీప్రదర్శన నిర్వహించారు

అక్టోబరు 10 లోగా ప్రభుత్వం తమ డిమాండ్లను ఆమోదించకపోతే, సమస్యల పట్ల పరిష్కారానికి పోరాటం జరపడానికి నేటి ప్రదర్శన సందర్భంగా ఉద్యోగులు నిర్ణయించారు

ఉద్యోగ నాయకులు శ్రీయుతులు ఎస్ మదుసూదన్, టి ఆర్ శర్మ, ఓ పి భాసిన్, కె ఎన్ దార్ ప్రభృతులు ప్రసంగిస్తూ వేతనకమిషన్ సిఫార్సులపై ప్రభుత్వంతో కొనసాగుతున్న చర్చల వివరాలను తెలిపారు

చర్చలు విఫలమైనట్లయితే సమరశీల పోరాటాలకు ఉద్యోగులు సంసిద్ధులై వుండాలని వారు విజ్ఞప్తి చేశారు.

బొంబాయిలో

బొంబాయి సెప్టెంబరు 19

ఈ రోజు బొంబాయిలో 40 ఆఫీసుల ముందు కేంద్ర,రాష్ట్ర) ఉద్యోగులు ప్రదర్శన చేశారు

మూడవ వేతన కమిషన్ సిఫార్సులను మార్పు చేయాలని డిమాండ్‌చేస్తూ నినాదాలిచ్చారు

కేంద్ర రాష్ట్ర ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణసమితి నాయకత్వాన ప్రదర్శన జరిగింది డిమాండ్లను ఆమోదించకపోతే నేరవ్యాపిత పోరాటం తప్పదని కార్యాచరణ సమితి నాయకులు ప్రకటించారు

మెమొరాండం

(1 వ పేజీ తరువాయి)

పౌర సరఫరా అధికారులు పెద్ద బరువు దీనినట్టు రావించారు అమాయక ప్రజలు సంతోషపడ్డారు

అయితే వాస్తవాలేమిటి?

వాస్తవానికి మీరు పంపించిన చౌక డిపోలో (యస్ పి యస్ నం 86) ఎ) అసలు నిల్వలాలేవు అంటూనే వున్న సరుకునన్నిటిని ఆ షాపు యజమాని బ్లాక్ మార్కెట్ చేశారు మీరు ఈ సూచిక పంపించమని కోరుతూ పౌర సరఫరాలశాఖ అని కారులు ఎంతో విశ్వసించారు. అక్కడ జరిగే సంఘటనలు మీ దృష్టికి రాకుండా విచారించేందుకు గాను మరో చౌకడిపో (నం 86) నుంచి ఎదుటివారు ఓరు పంపించే డిపోకు (98ఎ) అప్పుడప్పుడు పంపించగా పౌర సరఫరా అధికారులు విలేకరులు అకస్మాత్తుగా వచ్చి పరిశీలించగా అక్కడ అసలు నిల్వలు లేవని తెలిసింది

ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారన్నది ప్రశ్నార్థకమే?

గ్రామఫోన్ రికార్డులపై, రికార్డ్ కంపెనీల గుత్తాధిపత్యంపట్లకూ సమస్య, పడివేసే విజ్ఞప్తులు చేసుకున్నప్పటికీ చిత్రం విడుదలయినే అవు తెలుగు కూడా తెలుగు రికార్డులు రావడంలేదు కనుక పరిశ్రమ ప్రార్థుల్లతో ఆకాశవాణి కాంట్రాక్టులు చేసుకుని తగిన చెల్లింపు యిచ్చి పాటల పేపర్లు పొందాలని అని తెలిపారు

బొంబాయిలో

బొంబాయి సెప్టెంబరు 19

ఈ రోజు బొంబాయిలో 40 ఆఫీసుల ముందు కేంద్ర,రాష్ట్ర) ఉద్యోగులు ప్రదర్శన చేశారు

మూడవ వేతన కమిషన్ సిఫార్సులను మార్పు చేయాలని డిమాండ్‌చేస్తూ నినాదాలిచ్చారు

కేంద్ర రాష్ట్ర ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణసమితి నాయకత్వాన ప్రదర్శన జరిగింది డిమాండ్లను ఆమోదించకపోతే నేరవ్యాపిత పోరాటం తప్పదని కార్యాచరణ సమితి నాయకులు ప్రకటించారు

ఎస్. ఎమ్. బెనర్జీ హెచ్చరిక

జబల్పూర్, సెప్టెంబరు 18

ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులతో సమానంగా రక్షణ శాఖ ఉద్యోగుల వేతనాలు పెంచాలని పని పరిస్థితులను మెరుగుపరచాలని అఖిల భారత రక్షణ ఉద్యోగుల సెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ నేడిక్కడ ప్రధానికి కేంద్ర ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు

విలేకరులతో మాట్లాడుతూ, ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు

తమ వేతనాలు పెంచాలని, బోనస్ యివ్వాలని తమ సెడరేషన్‌కు చెందిన కిలక్షల 60 వేలమంది ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారని వారిని ఆమోదించకపోతే నిరవధిక సమ్మె ప్రారంభించడం తప్పదని ఆయన హెచ్చరించారు

ఈ విషయమై అందరు నిర్ణయం తీసుకోవాలని ఆయనన్నారు

సహకార రంగం ద్వారా పత్రికలను నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కిర్యాలయంలో ఆయన హర్షం వెలిబుచ్చారు.

జర్నలిస్టులకు మూడవ వేతన సంఘాన్ని నియమించటాన్ని ప్రస్తావిస్తూ, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రమణాదేవి ఈ విషయాన్ని పరిశీలిస్తానని ఆయన తెలిపారు

చివరివరకు పోరాడుతూ అలెండీ మృతి

మెక్సికో సెప్టెంబరు 20

గాంటియాగోలో చిలీ అధ్యక్షుడు సాల్వడార్ అలెండీ తన భవనంపై తిరుగుబాటు సైనికులు జరిపిన దాడిని ప్రతిఘటించి పోరాడుతూనే గాయాలు తగిలినందున అలెండీ మరణించారని మెక్సికోలోని మాజీ రాయబారి నిన్న రాత్రి తెలియజేశారు

డాక్టర్ అలెండీతో అయన తరిచిపోయేవరకు ఉన్న వ్యక్తి అయన పోరాటంలో తగిలిన గాయాలవల్లనే తనిచిపోయారని అన్నారు డుయెర్ ప్రెసిడెంట్ హ్యూగోబిగోరెనాచెప్పారు

డాక్టర్ అలెండీ ప్రభుత్వాన్ని సెప్టెంబరు 11 న తేదీన మాజీ వైస్ మరియు చిలీ మార్క్సిస్టు అధ్యక్షులు డాక్టర్ అలెండీ, కూడా ప్రజాధి ఫ్రెడెరో కాస్ట్రో యిచ్చిన మరణ పాకిస్తో కాల్పులతో చనిపోయారని చేసిన ప్రకటనను అయన ఖండించారు తన అధ్యక్ష భవనంపై పాసిస్టు సైనికులు విమానాలు, టాంకులు సైనికులతో దాడిచేసిన తర్వాత తన భవనంనుండి వెళ్ళిపోవలసిందిగా చేసిన ఉత్తర్వులను తిరస్కరించారని అయనవెంట ఒక వ్యక్తి ఉన్నాడని చెప్పి, ఆ వ్యక్తిపేరు చెప్పడానికి విగోరెనా నిరాకరించారు

త్వరలోనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, అయన ఆ వ్యక్తిని కలుసుకుని వివరాలు తెలుసుకునే తరుణం ఆసన్నమైందనిచెప్పారు

చిలీ తిరుగుబాటు విమానంలో ఆ వ్యక్తి గత ఆదివారంనాడు మెక్సికో వచ్చాడని, డాక్టర్ అలెండీ సమీపంలోనూ మెక్సికోలో ఆశ్రయం తీసుకోవడానికి రావుమన్నారన్నారు.

ఆ వ్యక్తుడు అలెండీ వక్షస్థలంలోకి నాలుగు తూటాలు, రెండు తూటాలు మెడలోను, అనేక తూటాలు తలలోను దూసుకోయాయని, అయన చనిపోయేంత వరకు అలెండీ వెంటవున్న వ్యక్తి చెప్పినట్లు విగోరెనా తెలిపారు.

పంబన్ బ్రిడ్జికి శంకుస్థాపన

ప్రధాని చే

మండపం, సెప్టెంబరు 19

అతిపొడవు ధాన్యాల కొరత, అధిక ధరల వల్ల గడచిన సంవత్సరంలో అనేక యిబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రజలు తమ ప్రజలకు అహార ధాన్యాలను సరఫరా చేయగలిగిందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ తెలియజేశారు. ప్రజలు యిబ్బందులను ధైర్యంగా ఎదుర్కొనాలని అన్నారు.

రు. 8½ కోట్ల ఖర్చుతో

బుధవారంనాడు కార్మిక వాయకులు శ్రీ బూరాడ సీతారామయ్య అంతిమయాత్ర దృశ్యం

సహగమనాల మౌఢ్య యుగంలో రాజస్థాన్

భర్తతోపాటు భార్యనుకూడా చితిపై కి ఎక్కించే రాక్షసత్వానికి వ్యతిరేకంగా రాజా రామమోహన్‌రాయ్, ఆయన అనుచరుల ఆందోళన చేతనే వారి సత్తిడి వల్ల ఈ విధానాన్ని నిషేధిస్తూ 1829 లో చట్టం విధియం పింటిక్ ఉత్తర్వు జారీ చేశారు కాని యిప్పటికీ రాజస్థాన్ ఆ మౌఢ్యయుగంనుండి బయట పడ లేదు

మనకు స్వాతంత్ర్యంవచ్చి 26 సంవత్సరాలైంది. ఈ కాలంలో మనదేశం లోని ఒక రాష్ట్రమైన రాజస్థాన్‌లో తమ భర్తల చావుకు ఏ విధంగాను బాధ్యులు కానటువంటి భార్యలు తొమ్మిది మంది

హరేన్ ముఖర్జీ

[విశాలాంధ్ర విలేకరి]

తమ భర్తలతోపాటు చితిపైకెక్కి ఉరి తన్నా చిత్రహింసలన్నా అతి కఠోరమైన నరకయాతనలు అనుభవించారు

అంతేకాదు ఈ సహగమనాలు జరిగే సమయంలో పెద్ద ఉత్సవాలు ఏర్పాటుచేయటం వాటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం మివ్వటంకూడా జరుగుతున్నది ఈ సాంప్రదాయాన్ని నటీటంగా వుంచటానికి ఎలుకుమంది గల వృద్ధులు చురుకుగా పని చేస్తున్నట్టు పత్రాల్లో వినవస్తున్నాయి ఎందుచేత నగా సతి సహగమనం జరిగేరోజు సంతగా మారిపోవటంతో దుకాణాల అద్దెలు అకస్మాత్తుగా పెరగటంతోపాటు అత్తరికి చెందిన అస్తులు, హక్కు పత్రాలు మార్చిడి చేయబడుతాయి

ఆరు నెలల్లో రెండు సహగమనాలు

గత 28 సంవత్సరాల్లో 8 సహగమనాలు జరగగా గత అయిదున్నర నెలల్లో అనగా 1973 ఏప్రిల్ 1973 సెప్టెంబరు 9 మధ్య రెండు జరిగాయి పరిత్ర సేమిటంటే ఈ విషయంపోలీసు అధికారులు ముందుగా తెలియకూడా గవర్నమెంట్‌గా వున్నారు

మొదట ఘటన ఏప్రిల్ 1 వ తేదీన పీమ్‌కారానా పట్టణం కొరడి గ్రామంలో జరిగింది. 30 సంవత్సరాల వయస్సుగల సావిత్రి అనే అమ్మాయి భర్త పాము కాటువల్ల మరిపోయాడు సావిత్రి భర్తతో పాటు చితిపైకి ఎక్కుచుండగ గ్రామంలో ప్రజలందరు జరిగింది. ఆ అంతిమ యాత్రలో 20 వేలమంది పాల్గొన్నారు సావిత్రి తన భర్తతో సజీవదహనమై పోయింది. ఈ ప్రాంతంలో ఇంకా ఏమి సహగమనాలు జరుగుతాయని కూడా అమె చెప్పిందని ప్రచారం సాగుతోంది

దీనికి సమీపంలోని గోన్ ఫూరా గ్రామంలో డిసెంబరు 9 న గోవింద సింగ్ అనే అతని భార్య, భర్తతోపాటు సజీవదహనమైపోయింది పోయిన వర్షం కురుస్తున్నప్పుడు ఒక టిన్ షెడ్ కింద జరిగిన ఈ ఘటనను 30 వేల మంది తిలకించారు

ఈ రెండు పతి సహగమన ప్రయత్నాలు పోలీసులకు ముందుగానే తెలిసినప్పటికీ అంతా జరిగిపోయిన తరువాత తాపీగా అక్కడికి చేరుకొని ఎవరిని అరెస్టు చేయకుండా విచారణ జరుపుకుండా వెళ్ళిపోవటం జరిగింది సతి "రూపానికి" పెరటి పోలీసు అక్కడికి వచ్చే ధైర్యాన్ని కనబరచలేక పోయినా రని ప్రజలు బాహాటంగా చెప్పుకున్నారు

"రూపానికి" భయపడే పోలీసులు ఈ భయం నుండి విముక్తి చేయటానికి సకాలంలో శక్తులు తీసుకోని పక్షంలో కనీసం పాత్రి చెప్పిన జోస్యాన్ని యథాతథంగా జరిగితే మరొక్కొ నిండు ప్రాణాలు బలిచేయబడుతాయి

అరసంకు ప్రముఖ రచయితల తోడ్పాటు

హైదరాబాదులో ఇష్టాగోష్ఠి

హైదరాబాద్, సెప్టెంబరు 18

అభ్యుదయ రచయితల సంఘం చేపట్టే అన్ని కార్యక్రమాలకు తమ పూర్తి తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని ప్రముఖ రచయితలు కవులు శ్రీయుతులు కె చిరంజీవి పోరంకి దక్షిణామూర్తి, నిండగాజు లింగమూర్తి డాక్టర్ అనిసెట్టి విశ్వం డాక్టర్ ముకురాల రామారెడ్డి డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు (మంజుశ్రీ) ప్రభృతులు ప్రకటించారు

ఈ నెల 18 న హైదరాబాదు అరసం కార్యాలయంలో జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశంలో పాల్గొంటూ నేటి యువరచయితలలో సిద్ధాంతం అధ్యయనం ఆచరణ అన్న మూడింటిని అభివృద్ధి చేయడంతోబాటు సమస్యలు వర్గపరం అవసరమని వారు ఉద్ఘాటించారు

సమావేశం ప్రారంభంలో అఖిలభారత అరసం ప్రధాన కార్యదర్శి సజ్జాద్ జహీర్ మరణానికి సంతాపం ప్రకటించారు

ప్రదేశ్ అరసం ఎధానకార్య దర్శి శ్రీరాం శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో స్వాతంత్ర్యానంతరమంతటి మొన్న గుంటూరు పట్టణ సభలవరకు అరసం కార్యక్రమాలను వివరించారు అరసం అశయాలను కార్యక్రమాన్ని వివరించారు అరసంకు సంబంధించిన మద్రాసు గ్రూపు వారితో ఎదేదాలకు దారితీసిన పరిణామాలు అయన వివరించారు

అనంతరం జరిగిన తర్వాలో పైన పేర్కొన్న ప్రముఖ రచయితలు తమ బాటుగా శ్రీయుతులు దాశరథి రంగాచార్య, డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ కాంచనపల్లి చినవెంకట రామారావు శివారెడ్డి కాచనేని రామారావు సంబంధం తదితరులు వాళ్లు మాట్లాడుతూ అరసం ప్రధాన కార్యక్రమాన్ని గురించి వారు అనే సూచనలను చేశారు

జహీర్ మృతికి సంతాపం

అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సజ్జాద్ జహీర్ మృతి పట్ల బుధవారంనాడిల్లా అరసం అధ్యక్షులు శ్రీ మంజూ గుంటూరుజిల్లా అరసం ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్ ఉపాధ్యక్షులు డాక్టర్ రాజారాంలు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు

పదేళ్ల విస్మృతి-మృతి

హైదరాబాద్ సెప్టెంబర్ 18

పదేళ్ళ క్రితం రోడ్డు ప్రమాదంలో స్పృహ కోల్పోయి నాటి నుండి ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో అదే స్థితిలో ఉన్న వ్యక్తి నేడు మరణించాడు

ఆయన పి రామారావు వయస్సు 30 ఏళ్ళు అర్వాకేట్ 1963 లో ప్రమాదానికి గురి అయ్యాడు

అప్పటి నుండి అనేక మంది నిపుణులు అయనకు వైద్య సాయం చేశారు రామారావు స్వదేశం లో మెరుగుల అల్లాంగేట్ క్రింది భాగం నల్లబడి ఆ ప్రాంతం సన్నబడడం తప్ప మరేమీ కనిపించలేదని అయన మెదడును ప్రత్యేకంగా పరీక్షించిన సూర్యో సర్జన్ పరమేశ్వరావు చెప్పారు ఆ మెదడును ఎలుకపుర నిపుణుల మైక్రోస్కోపిక్ పరీక్షకు పంపుతామని డాక్టర్ రావు అన్నారు

త్వరలో తేరళ శాసన సభ సమావేశం

సంధాన కమిటీ సిఫార్సు

తిరువనంతపురం సెప్టెంబర్ 1

స్పీకర్‌ను సంప్రదించి తరలోనే రాష్ట్ర శాసనసభ సమావేశం ఏర్పాటుచేయాలని కేరళ కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీల సంధాన కమిటీ నేటి రాత్రి సిఫార్సు చేసింది

సంధాన కమిటీ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ సి అచ్యుతమేనన్ పత్రికల వారితో మాట్లాడారు శాసనసభను సమావేశపరచడానికి ప్రభుత్వం తిరువనంతపురం అరోవణను అయన త్రోసివేసినట్లు వీరు తో సంప్రదింపులు సాగుతున్నాయి ఎచ్చే మంత్రివర్గ సమావేశంలో శాసనసభ సమావేశం తేదీ నిర్ణయిస్తాం అని చెప్పారు

అంధ్ర యూనివర్శిటీ

వాల్తేరు, సెప్టెంబరు 20

ఆంధ్ర యూనివర్శిటీ 1973 జూలై - ఆగస్టు నెలల్లో ఈ క్రిందిరాసిన విషయాల్లో నిర్వహించిన పరీక్షల్లో కృతార్థులైన అభ్యర్థుల పెంబర్లు దిగువ విస్తున్నాం

యం యస్‌సి డిగ్రీ పరీక్ష

బ్రాంచి I జియాలజీ ఫైనల్

మొదటి తరగతి : 406 407 408 409 410 411 412 413 414 416 417 418 419 420 ర02 637 660 661 664 665 666 669 670 672 673 675 677 678 682 683 684 686 686 687 698 700 707

రెండవ తరగతి : 415 651 658 671 674 693 701

ఈ క్రింది అభ్యర్థుల పరీక్షలు, రాష్ట్ర మంత్రి పెంబర్‌నుండి పరీక్షకు కూర్చున్న అభ్యర్థుల పరీక్షలు తరువాత ప్రకటించబడతాయి

404 638 నుండి 650 653 నుండి 666 669 662 663 667 668 676 679 680 681 649 నుండి 692 694 697 నుండి 697 706 708

స్యాక్షియస్ ఫిజిక్స్ ఫైనల్

మొదటితరగతి 838 897 99 907 908 909 908 908 910 912 915 918 919 920 922

రెండవ తరగతి 898 900 901 904 907 909 911 913 914 916 917 921 925 926

ఈ క్రింది సంబర్లుగల అభ్యర్థుల పరీక్షలు తరువాత ప్రకటించబడుతాయి

892 893 894 895 924

స్టాటిస్టిక్స్

ప్రి యం యస్ సి డిగ్రీపరీక్ష

(మొదటి సంవత్సరాంతం)

ఉత్తీర్ణులు : 927 928 929 930 932 933 934 935 938 937 938 939 940 942 943 943

ప్రీ వియస్

ఉత్తీర్ణులు : 944 945 948 947 948 949 950 951 952 953 954 955 956 957 958 959 960 961 962 963

యం యస్ సి (టెక్) డిగ్రీ పరీక్ష జియోఫిజిక్స్

పార్టు II (రెండవ సంవత్సరం)

ఉత్తీర్ణులు : 1067 68 71 72 73 76 77 78 79 81 82 83 85 86 91 92 93 94 96 97 99 1100

ఈ క్రింది సంబర్లుగల అభ్యర్థుల పరీక్షలు తరువాత ప్రకటించబడతాయి

1069 1070 1074 1075 1080 1084 1087 1088 1089 1090

పార్టు I మరియు II (ఫైనల్ యియర్) (న్యూ రెగ్యులేషన్స్)

డిస్టింక్షన్‌తో ఎనభయ్ శాతం కాలేదు

మొదటి తరగతి 1098 1099 1100 1104 1104 1105 1108 1109 1110 1111 1113 1118

రెండవతరగతి 1091 1092 1094 1097 1100 1102 1103 1106 1107 1112 1113 1114

పార్టు III లో ఉత్తీర్ణులు : 1095 1098

పార్టు I మరియు II ఫైనల్ (పిర్డ్ రెగ్యులేషన్స్)

డిస్టింక్షన్‌తోనూ మొదటి తరగతి లోనూ ఎనభయ్ ఉత్తీర్ణులు కాలేదు

రెండవతరగతి : 1117 1118 1120 1121

యం యస్‌సి (టెక్) డిగ్రీ పరీక్ష అప్లయిడ్ జియాలజీ పార్టు I ఫైనల్

డిస్టింక్షన్‌తో పట్టభద్రులు : 1158 మాత్రమే

మొదటి తరగతి : 1160 మాత్రమే

రెండవ తరగతిలో : లేదు

ఈ క్రింది అభ్యర్థుల పరీక్షలు తరువాత ప్రకటించబడతాయి 1159 1161 1162

కామ్రేడ్ మాలెంపాటి బాలభాస్కరరావు స్మారక సభ

23-9-73 వ తేదీ సా॥ 5 గంటలకు నిమ్మగడ్డలో

శ్రీ భాస్కరరావు జ్ఞాపకార్థం నిమ్మగడ్డలో స్తూపావిష్కరణ జరుపబడును

స్తూపావిష్కరణ కామ్రేడ్ దాసరి నాగభూషణరావు (రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు)

ఉపన్యాసకులు కామ్రేడ్ వంకా సత్యనారాయణ (ఎం ఎల్ ఏ) (రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు)

కామ్రేడ్ కె ఎస్ ఆర్ అంజనేయశాస్త్రి (కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి)

చిలీలో అమెరికన్ సామ్రాజ్యవాద కుట్ర

ఢిల్లీలో బహిరంగసభ ఖండన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 19

చిలీలో తక్షణరక్షణగా ఎన్నికయిన ప్రభుత్వంపై సైనికముఠా తిరుగుబాటు విధిత రాజకీయపార్టీల నాయకులు నేడిక్కడ బహిరంగ సభలో ఖండించారు

ఈ తిరుగుబాటు అమెరికాగూఢచారసంస్థ సి ఐ ఎ హస్తం ఉన్నదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ అన్నారు అనేకరంగాలలో జాతీయ వ్యతిరేక శక్తులతో సి ఐ ఎ మిలాఖత్ అయి అరాజకాలకు ఇతడు ఆర్థిక పరమైన సహాయం సమకూర్చింది అన్నారు భారత - పాకిస్థాన్ మధ్య సంబంధాలు దెబ్బ తీయడానికి అమెరికా ఎలా యత్నించిందో బంగ్లాదేశ్‌లో బాహ్యాకాశ సాగుతున్నట్టుగ తరచుగా అరి ఎలా దేవట్టంలో వివరించారు ఉద్రిక్తతలు, సంక్షోభాల సృష్టికి అమెరికా యత్నిస్తున్నదని స్పష్టంగా తెలుస్తున్న విషయమే అలాంటి శక్తులపట్ల అప్రమత్తతతో ఉండాలని అని యాదవ్ హెచ్చరించారు

నీచమైన నేరం

చిలీలో ప్రజాస్వామ్య నోన్ని అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రత్యక్షంగా నిర్వహించారని కమ్యూనిస్టు నాయకులు భూపేష్ గుప్తా అన్నారు పార్లమెంటులో మొదట కమ్యూనిస్టు కార్యదర్శి మరణానంతరం రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యం అంత పోంగా హత్య చేయబడుతున్నవుని కి కుట్ర మనకి దాన్నుంచి చిలీ ప్రజలు భారతకు గుణపాఠం కావాలని భూపేష్ చెప్పారు

ఢిల్లీప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కాంగ్రెస్ కమిటీలాంటి సంస్థలు సంఘం యువజన మహిళా సమాజాల ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది సైనికముఠాను ప్రజలందరూ గుర్తించారని సభ విజ్ఞప్తిచేసింది చిలీ ప్రజాపోరాటానికి సంఘీభావం ప్రకటించింది

ఉత్తర కొరియాతో సంబంధాలు రద్దు

చిలీ సైనిక ముఠా ప్రకటన

గాంటియాగో సెప్టెంబరు 20

ఉత్తర కొరియాతో కొత్త సంబంధాలు తెంచుకున్నట్టు చిలీ సైనికముఠా ప్రకటించింది ఇదివరకు క్యూబా రాయబార కార్యాలయ ఉద్యోగులను బహిష్కరించారన్న విషయం పాఠకులకు విదితమే

ఉత్తర కొరియా చిలీ వ్యవహారాలలో బహిరంగంగా జోక్యం కల్పించుకున్నందున ఈ చర్య చేపట్టినట్టు సైనికముఠా చెప్పుకుంది

సోవియట్ యూనియన్ తమ వ్యవహారాలలో జోక్యం కల్పించుకున్నట్టు రుజువులు అభించేవరకు ఆ దేశంతో సంబంధాలు మామూలుగా కొనసాగుతాయని సైనిక ముఠా పేర్కొంది

డిక్రీ ప్రకటన

చిలీపై సర్వాధికారాలు తమకే దక్కాలని పర్కొనుచూ సైనికముఠా ఒక డిక్రీ ప్రకటించుకుంది సైన్యం కమాండర్ జనరల్ ఆగస్టోపినోచెట్ తాత్కాలిక అధ్యక్షుడుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు

జనరల్ పినోచెట్, నేవీ కమాండర్ అడ్మిరల్ లోకాటు రిచి యూ మెరిన్ సైనికదళం కమాండర్ జనరల్ గుస్తావో లీ, పోలీసులకు సైన్యానికి జనరల్ మెంటోలాను ఈ డిక్రీ చేశారు.

చిలీ ఎలుగుబంటి కామ్రేడ్ సర్వస్తామని చెబుతున్నారు మార్క్సిస్టులందరినీ అనే అనే మార్క్సిస్టులందరినీ అని వారపాట పాడారు.

'ప్రధానితో ఫలప్రదమైన చర్చలు'

సిక్కిం చోగ్యాల్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

భారత ప్రధాని శ్రీమతి గాంధీతో తాను సుహృద్భావ పూరిత వాతావరణంలో అర మరికతాలేని, ఫలప్రదమైనచర్చలు జరిపానని సిక్కిం చోగ్యాల్ నేడిక్కడ విలేకరులతో అన్నారు.

సిక్కింలో ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ రాజకీయ వ్యవస్థలపై తప్పులు జరిపామని అన్నారు.

సిక్కిం చోగ్యాల్ భారతదేశంలో మూడు రోజులపాటు పర్యటించారు. రేపు ఆయన కఠ్మాండుగా స్వదేశం బయలుదేరుతారు.

ఆయన ఇక్కడ నిన్న మొన్న ప్రధాని కోనూ, విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్ తోనూ చర్చించారు.

గత మే నెలలో జరిగిన "సంక్షోభం" అనంతరం భారతప్రభుత్వంతో జరుగుతున్న ఒప్పందాన్ని దృష్టిలో పెట్టుకొని సిక్కిం లోని ఉభయ తెగల మధ్య ఐక్యతను సాధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సిక్కిం చోగ్యాల్ తెలిపారు.

"ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "ఎన్నికలను సంబంధించి ఉభయ తెగలమధ్య సమానత్వ ప్రాతిపదిక వుండాలన్న అంశం ఒప్పందంలోవున్నదని" చెప్పారు.

సిక్కిం భారతదేశాన్ని పూర్తిగా విశ్వసిస్తున్నదని తెలిపారు

కల్పాకం అణువిద్యుత్ కర్మాగారం నిర్మాణంపూర్తి

మద్రాసు, సెప్టెంబరు 20

కల్పాకం అణు కర్మాగారంలో అతి ముఖ్యమైన నిర్మాణం పని మొత్తం పూర్తయింది ఇక్కడ నిర్మింపబడే రెండు విద్యుత్ రియాక్టర్లలోనూ 46 మీటర్లఎత్తు 40 మీటర్ల చుట్టుకొలత గల కట్టడం సిద్ధంగా వుంది రియాక్టర్ల నుండి వెలువడే రేడియో ఏక్టివిటీ అయస్కాంతపరిధి సమీప గ్రామాలవారికి ప్రమాదం కలుగకుండా ఈ కట్టడం నిరోధించగలుగుతుంది మహాబలిపురం బీచ్ సమీపంలో యిది నిర్మింపబడింది భారత అణు అభివృద్ధి కార్యక్రమంలో ఈ అణు విద్యుత్ కర్మాగారం ఒక మైలు రాయి

కాశీయ పారిశ్రామిక రిసెర్చిసంస్థలు (సి ఎస్ ఐ ఆర్) వ్యవస్థే నవరులలోనే ఈ కట్టడం నిర్మింపబడింది.

ఒక కొండాయిసంస్థ నిపుణతతో నిర్మాణం డిజైన్‌ను రూపొందించినప్పటికీ చాలాకీలకమైన ఈ నిర్మాణాన్ని చేపట్టేవని నిర్మాణాల ఇంజనీరింగ్ రిసెర్చ్ కేంద్రం (సి ఎస్ ఐ ఆర్) ఆధ్వర్యంలో వంద్యాలు అప్పగించడం జరిగింది

అణువంటి కట్టడం సమానాను ముందు తయారుచేయడం అవసరం అ పనిని రిసెర్చ్ కేంద్రం చేయగల్గింది

సూర్యాపేట 'విశాలాంధ్ర' ఏజెంటు మృతి

సూర్యాపేట, సెప్టెంబరు 20

సూర్యాపేటలో చాలాకాలంగా విశాలాంధ్ర ఏజెంటుగా పనిచేస్తున్న శ్రీ డి ఎస్ ఆర్ నాయుడు కొద్దిరోజుల అస్వస్థత అనంతరం ఈనెల 17 న రాత్రి 9 30 లకు మరణించారు. వారు వ్రతాంగంగానే పనిచేస్తూ ఉండేవారు వారికి అలుపెరుగని కూడా రైతులు ముగ్గురు కుమారులు ఉన్నారు

ఉత్తర ప్రదేశ్, ఒరిస్సాలలో శాసనసభ ఎన్నికలు

ఎన్నికల కమిషనర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

ఎన్నికలు రాష్ట్రపతి పాలనలో వున్న ఉత్తరప్రదేశ్ ఒరిస్సాలలో వచ్చే సంవత్సరం ఫిబ్రవరినెలలో శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా వుంది

ఉభయ రాష్ట్రాలలోను నియోజక వర్గాల విభజన కార్యక్రమం కొనసాగుతోందని చీఫ్ ఎన్నికల కమిషనర్ శ్రీ టి స్వామినాథన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఉభయరాష్ట్రాలలోను నియోజక వర్గాల విభజన, ఓటర్ల జాబితాల తయారీ వచ్చే సంవత్సరం జనవరి మధ్యనాటికి పూర్తవుతుందనీ, తర్వాత ఎప్పుడైనా తాము ఎన్నికల నిర్వహణకు సిద్ధమేనని అన్నారు.

రాజధాని నుండి కొత్త దినపత్రిక

హైదరాబాద్ సెప్టెంబరు 19

హైదరాబాదునుండి నవంబరు 1 వ తేదీ నుండి శ్రీ వి నాగేశ్వరరావు సంపాదకత్వంక్రింద సమాంధ్ర అనే కొత్త దిన పత్రిక వెలువడనుంది శ్రీ వి ఎం రహమాన్ మేనేజింగ్ ఎడిటరుగాను, పబ్లిషరుగాను వ్యవహరిస్తారు.

"విదేశీ రాజకీయాల" రేగానికి ప్రభుత్వం మూలకారణమైనందువల్లే తాను కోర్కెం కల్పించుకున్నామని వారపాట పాడారు.

తెలుగు అయింటర్నేషనల్

బి-టెక్స్

తామర, దురద, కురుపులకు బి-టెక్స్

గొప్ప సదవకాశం

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్‌ఫేర్‌ఫండ్ రాఫిల్

మొదటి బహుమతి 5 లక్షలు

2వ బహుమతి 3 లక్షలు - 3వ బహుమతి 1 లక్ష

4వ బహుమతి 50వేలు - 5వ బహుమతి 25వేలు

ఇంకా అనేక ఇతర బహుమతులు-మొత్తం 12½ లక్షల బహుమతులు

మీ అదృష్టాన్ని పరీక్ష చేసుకోండి. వెంటనే టికెట్లు కొనండి

అన్ని పోలీస్ స్టేషన్లలోనూ, పోలీస్ అసిమిల్లోనూ లభ్యమవుతాయి.

టికెట్ ధరఒక రూపాయి మాత్రమే

గ్రాండ్ పాప్యులారిటీ కంటెస్ట్

సమాధానంకొరకు మొత్తం 82 గళనమూనా, ఎంట్రీఫీజు మీదుబహుమతులెలవరించి

12	15	14	17
19	16	13	14
21	22	11	6
10	9	20	23

మొదటిబహుమతి : ఒక పెస్సా మ్యూజరు లేక ఆర్కెస్ట్ రిచ్రిడ్ రేడియో లేక కెమెరా సెట్, 2వబహుమతి: ఒకటిన్నర్ల రేడియో లేక ఆటోమెటిక్ కెమెరా, 3వ బహుమతి: (100)లోపిలాపిన్ మెడల్ 3 డాల్ ఆర్డర్లు

బ్రాచ్చిస్టదుబలీకు రు. 375/- గల్గినవి కలగంటరోజే ప్రతి కుటుంబానికి తమిళాంక కామన్ 8 (రొమ్మిది) నుండి 24 (ఇరువదినాలుగు) వరకుగల అంకెలను ఉపయోగించి నిలువుగా అడ్డంగా, మూలగా ఎలుకొడినా మొత్తం 66 (అరువది ఆరు) వచ్చునట్లు పూర్తిచేయాలి. ఒకఅంకె ఒకసారుమాత్రమే ఉపయోగించాలి. చివరి ముగింపు తేదీ 14-10-73 వరకూ 15-10-73. కంటెస్టుకు నిబంధనలు: (1) ప్రమోటర్ తీర్మానం కాయమైనవి మరియుతక్షణ అర్థంగాన్యాయమైనవి కలి. తుపోటీ చివరలో ఇది ముఖ్యమైనవరకు (2)ఎంట్రీలియోక్క సక్రమం మూలపిలియర్ పీలు సొల్యూషన్‌తో సరిపోల్చి బహుమతులను పనగు బహుమతి యివ్వబడదు. (3) మొదటిబహుమతి 1 అఫీషియల్‌సొల్యూషన్‌తో సక్రమంగావున్నదాని కివ్వబడును. (4) రెండవబహుమతి (1) పైకి కడువరకో సమానంగావున్నదానికి యివ్వబడును (5) మూడవబహుమతి: (100) అఫీషియల్ పరిష్కారాలో ఏ ఒక్క అంకెకోస్తా లేదా ఏ వరుసకోస్తైనా సమానమగా వున్నదానికి యివ్వబడును (6) గెలుపొందినవారు బహుమతులుపొందుటకు పోస్టేజి, స్టాంపింగ్, పై పెస్సులు చెల్లించాలి. (7) పరిష్కారం పొందుటకు 40 పైసలు పోస్టేజి స్టాంపులను పంపండి (8) ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (9) కలరింగ్ లేక నిండిన కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి (10) పరిష్కారం ముగింపు తేదీని మార్చుటకు ప్రమోటర్లకు అధికారము కలదు

RAJDOOT TRADERS (VAV-66)

P o Box No. 1490, DELHI-6

ఆంధ్ర పర్వేపార్టీపై ఒరిస్సా పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు దాడి

హైదరాబాద్, సెప్టెంబరు 19

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురంలో వి ఆర్ అండ్ వి కాలనీలో ఇంజనీరు, ఇతర ఉద్యోగులు నివసించే కోట్యాలరకు గల కొండను పర్వేవేస్తుండగా, కోట్యాలో వి పెట్టారు. కాని వారి పర్వే పనిముట్లను ఒరిస్సా రాష్ట్ర అవ్వడం పోలీస్ సబ్ మాత్రం అడ్డగించినట్లు తెలియవచ్చింది.

పర్వే పార్టీకి చెందిన కార్మికులు పైన, పేర్కొంది పైన అ అవ్వడం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు వారిని వేసి, వారిని తమ క్యాంపులో అర్ అండ్ వి కాలనీలో నిర్బంధించారు. ఇది తెలిసి ఆంధ్రపోలీసులు ఉద్యోగులు తోటివుండి కోట్యాలరకు గల కొండ శోధం చేసుకోగా, వారిని విడిచి పెట్టారు. కాని వారి పర్వే పనిముట్లను ఒరిస్సా రాష్ట్ర అవ్వడం పోలీస్ సబ్ మాత్రం అప్పగించారు.









విజయవాడ - మారుతి
గుంటూరు - జ్యోతి

ఏ లూ రు లో అధ్వాన్నంగావున్న పారిశుద్ధ్య పరిస్థితి

ఏలూరు, సెప్టెంబరు 18

ఏలూరు పట్టణ పౌర సమితి శ్రీ బంధ్యాల లక్ష్మన్న అధ్యక్షతన సమావేశమై పట్టణ పారిశుద్ధ్య విషయాలను చర్చించి అనారోగ్య పరిస్థితులను నిర్మూలించేందుకు కొన్ని మార్గాలను మున్సిపల్ కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుకు సూచించింది.

కొన్నిటులేని కారణాన మునిసిపల్ అధికారుల దృష్టికి పౌరసౌకర్యాలు, అవసరాలను తెచ్చి తగిన విధంగా సలహాలు యివ్వడమే ఈ సమితి ఏర్పడింది.

పట్టణ పారిశుద్ధ్యం చాలా అధ్వాన్నంగా వున్నదని, పెంటమీగులు అనేక ప్రాంతాల్లో మేటలుగా వున్నవని, మురుగు రోడ్లపైనే ప్రవహిస్తూ వుందని, దోమల బాధ అవధి మితంగా వుందని సభ్యులు తమ ఆవేదనను వ్యక్తంచేశారు.

పారిశుద్ధ్య నిర్వహణలోని మురుగు కాలువలను వెంటనే బాగుచేయించాలని, పెంట దిబ్బలను వెంటనే తొలగించి రహదారులు వీధులు శుభ్రంగా వుండేవిధంగా చూడాలని, త్రాగేనీటి విషయంలోకూడ శ్రద్ధవహించాలని సూచించారు.

ఏలూరునుండి హైద్రాబాదుకుపోవు నైట్ ఎక్స్‌ప్రెస్‌ను డీలక్సు బస్‌గా మార్చాలని, ఉదయం బయలుదేరేలాగున మార్చి, కొత్తది ప్రవేశపెట్టాలని ఆర్. టి. సి. వారిని కోరుతూ తీర్మానించారు.

స్పెషల్ ఆఫీసర్ పట్టణ ప్రజల అవసరాల దృష్ట్యా, తాను తీసుకుంటూ వున్న చర్యలను తెలుపుతూ ఒక నివేదికను అందజేశారు. ఆర్థిక పరిస్థితి అయోమయంగా వుందని, బకాయిలను, ప్రభుత్వం యిచ్చే గ్రాంట్లను శ్రద్ధతో వసూలుచేస్తున్నానని, అదాయపు వనరులు పెంచడానికై కొన్ని రకాల పన్నులు పెంచడానికి ప్రతిపాదనలు వున్నవని, మే నెలనుంచి జీతాలు చెల్లించనందుకై ఉపాధ్యాయులు నిరాహారవ్రతానికి దిగుతామని బెదిరిస్తున్నారని, ఒక నెలజీతం చెల్లిస్తానంటే నిరాకరించారని, తన పౌరహిత చర్యలను, వారివల్ల తనకున్న సానుభూతిని అభినందించలేకున్నారని చెప్పారు.

ఉపాధ్యాయుల సమస్యను పరిశీలించి పరిష్కారమార్గాన్వేషించేనిమిత్తం శ్రీయుతులు జె. లక్ష్మన్న, నూతలపాటి త్రిహరిరావు ఎ. పరమేశ్వరరావులతో ఒక కమిటీని సమితి నియమించింది. స్పెషల్ ఆఫీసర్‌తో, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో వేరు వేరుగా కమిటీ చర్చలు జరిపింది. ఎవరి పాదకబాధకాలు వారు చెప్పుకున్నారని, ఇంకనూ చర్చలు పూర్తికాలేదని తెలుస్తూ వుంది. తమకు సంతృప్తికరమైన మొత్తం జీతాలు కింద చెల్లించకపోతే నిరాహారవ్రతం, పోరాటం, తప్పదని ఉపాధ్యాయులంటున్నారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు
ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్,
విజయవాడ - 520004 R N O-1138/57.